విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 23 మార్చి 2025



# పీఏ బీఆర్ డ్యామ్ లో 5,40 లక్షల చేప పిల్లలను వదిలిన జిల్లా కలెక్టర్

- మత్స్య సంపదకు అధికారులకు కృషి చేయాలి
- చేప పిల్లల పెంపకానికి కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు
- మత్స్య సంపద సహకార సంఘాలకు 40 శాతం సబ్సిడీ
- 5.40 లక్షల చేప పిల్లలను పీఏబీఆర్ లో వదిలిన జిల్లా కలెక్టర్
- సాదర స్వాగతం తెలిపిన గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్



కూడేరు, మార్చి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కొర్రకోడు పీఏబీఆర్ డ్యామ్ కు శనివారం రోజున జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేయడంతో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ సాగర్ స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 40 శాతం సబ్సిడీతో మత్స్య సహకార సంఘాలకు చేప పిల్లను (సీడ్ స్టాకింగ్) పంపిణీ చేస్తుందని మత్స్య శాఖ సహకార సంఘాల కమిటీలు అభివృద్ధి లక్ష్యంగా మత్స్య సహకార సంఘాల కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ 5.40 లక్షల చేప పిల్లలను పీఏబీఆర్ డ్యాం నందు వదలడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు మత్స్య సంపద పెంచే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్. పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 2024-25 సంవత్సరంకు డ్యాములు చెరువుల నందు 40% సబ్సిడీతో చేప పిల్లలు(80-100%వీవీ%) వదులు కార్యక్రమంలో భాగంగా కొర్రకోడు గ్రామ సమీపాన పిఏబిఆర్ డ్యామ్ వద్ద మత్స్య సహకార సంఘాల ఆధ్వర్యంలో 5.40 లక్షల చేప పిల్లలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిఏబిఆర్ డ్యామ్ లో వదలడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పి.ఏ.బి.ఆర్ రిజర్వాయరు 2700.00 హెక్టార్ల విస్తీర్ణం కలిగి వున్నదని. ఈ రిజర్వాయరు నందు 2024-25 సంవత్సరమునకు గాను 5. 00 లక్షల చేపపిల్లలు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా సీడ్ స్టాకింగ్ కమిటీ సభ్యులు మరియు ప్రజల సమక్షంలో ఉచితంగా వదలడం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు పీఏబీఆర్ డ్యాం నందు నీరు పుష్కలంగా ఉన్నందున వారికి అదనంగా 10 లక్షల చేప పిల్లలను సరఫరా చేయవలసిందిగా మరియు కొర్రకోడు గ్రామంలో మత్స్య సహకార సంఘాల కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు తయారుచేసి పంపవలసిందిగా అధికారులకు సూచించారు.

పి.ఏ.బి.ఆర్ మత్స్య అభివృద్ధి అధికారి పరిధిలో మైనర్ ఇర్రిగేషన్ 21 చెరువులకు గాను 2927.4 హెక్టార్ల మరియు 02 రిజర్వాయర్లకు గాను 6403.02 హెక్టార్ల విస్తీర్ణం కలవు. వీటి యందు గల మత్స్య సంపదను ప్రతి ఫసలీ సంవత్సరమునకు లీజు మొత్తం నిర్ణయించి కలెక్టరు ఆమోదంతో లీజుకు ఇవ్వబడును. అందులో 50 శాతం వాటా ధనము నీటి వినియోగదారుల సంఘాలకు,హ0 శాతం వాటాధనము సంబంధిత గ్రామ పంచాయతీలకు,హ20 శాతం వాటాధనము మత్స్యశాఖ వారికిహకేటాయించడం జరుగుతుందని తెలిపారు. పి.ఏ.బి.ఆర్ మత్స్య అభివృద్ధి అధికారి పరిధిలో 1434 వ ఫసలీనకు 23 చెరువులకు గాను నీరు వచ్చిన 15 చెరువులను మత్స్యసహకార సంఘములకు గుత్తకు ఇవ్వడమైనది. తద్వారా రూ.6,69,111/- ఆదాయం వచ్చినది వీటి ద్వారా 2884 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి పొందడం జరిగినదని,పి.ఏ.బి.ఆర్ పరిధిలోనే 11 మత్స్య సహకార సంఘములు మరియు 03 మహిళా మత్స్య సహకార సంఘం కలవని, మొత్తం 1134 మత్స్యకారులుహకలరని, ఇందులో 50 సంవత్సరములు పై బడిన మత్స్యకారులకు 144 మందికి మత్స్యకార యన్.టి.ఆర్. భరోసా పించను కానుక ద్వారా రూ.4,000/- ప్రతి నెల లబ్ది పొందుతున్నారని, పి.ఏ.బి.ఆర్ పరిధి నందు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకము ద్వారా జనరల్ కు 40%, మహిళ, మరియు యస్.సి వారికి 60% సబ్సిడీ ద్వారా 13 చిన్న తరహా చేపల కొట్టులు ఏర్పాటు చేయడం జరిగినదని, అలాగే ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు ప్రభుత్వ ప్రమాద భీమా ద్వారా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగినదని ప్రభుత్వం మత్సకారులకు అనేక విధాలుగా సహాయ సహకారాల అందిస్తున్నదిని తెలిపారు.ఈ కార్యక్రమంలోహస్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డ్వామా పీడీ సలీమ్ భాష, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస నాయక్, ఎఫ్డిఓ పీఏబీఆర్ పెద్ద బాబు నాయక్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మత్స్యకారులుహతదితరులు పాల్గొన్నారు

## దేశ భవిష్యత్తును నిర్దేశించడంలో యువత కీలక పాత్ర పోషిస్తుంది

### ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణ




అనంతపురం, మార్చి 22 (అనంత ప్రభ)

దేశ భవిష్యత్తును నిర్దేశించడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాలని ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, జె.ఎన్.టి.యు. అనంతపూర్ సహకారంతో నిర్వహించిన యూత్ పార్లమెంట్-2025 కార్యక్రమం య-ువతకు రాజకీయాలపై అవగాహన పెంచడానికి, వారి ఆలోచనలను వ్యక్తీకరించడానికి గొప్ప వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు అంబికా జి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలోని సమస్యలపై అవగాహన పెంచుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని యువతకు సూచించారు. ఈ యూత్ పార్లమెంట్ ద్వారా యువతకు నాయకత్వ లక్షణాలు, వాదన నైపుణ్యాలు, ప్రజాస్వామ్య విలువలు అలవడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై. పద్మనాభ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జె. రవీంద్ర రెడ్డి, జె.ఎన్.టి.యు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావు, జె.ఎన్.టి.యు. ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శారద, బీజేపీ యువ నాయకుడు టి. సూర్యప్రకాష్, బిసాటి భారత్ మై భారత్ రాష్ట్ర కో-ఆర్డినేటర్, ఎన్.వై.కె.ఎస్. ప్రోగ్రామ్ ఇంచార్జ్ శ్రీనివాస్, అకాడమిక్ ఆఫీసర్ వినోద్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్ ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, జె.ఎన్.టి.యు. అనంతపూర్ సంస్థలను అతిథులు అభినందించారు

## జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశములు



అనంతపురం, మార్చి 22 (అనంత ప్రభ)

స్థానిక అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని ప్రధాన సమావేశ మందిరం నందు అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారి అధ్యక్షతన మొదటి (ప్రణాళిక మరియు ఆర్థిక) స్థాయి సంఘ, రెండవ (గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘం) స్థాయి సంఘ, నాలగవ (విద్యా, వైద్యం) స్థాయి మరియు ఏడవ (పనులు) స్థాయి సంఘములు, అలాగే జిల్లా పరిషత్ సంబంధిత అధ్యక్షుల వారి అధ్యక్షతన 3వ (వ్యవసాయము) స్థాయి సంఘ, 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ మరియు 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం) సమావేశములు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలు మరియు వారి శాఖ ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు. అనంతరం స్థాయీ సంఘ సభ్యులు వారి సంబంధిత ప్రాదేశిక నియోజక వర్గం నందు గల సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించవలసినదిగా గౌరవ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు సంబంధిత అధికారులను అదేశించడం జరిగినది. వ్యవశాఖ అనుభంద శాఖ అయిన మైక్రో ఇర్రిగేషన్ శాఖ నుండి కౌలు రైతులకు డ్రిప్ పరికరాలు అందిస్తున్నారా అని గౌరవ చైర్ పర్సన్ సంభందిత అధికారులను ప్రశ్నించగా, కౌలు రైతులకు డ్రిప్ పరికరాలు అందించే విధంగా కొత్తగా ప్రభుత్వం ఉత్తర్వులను ఇచ్చిందని తెలియజేశారు, దీనిపై స్పందిస్తూ చైర్ పర్సన్ గారు ఈ విషయం గ్రామ స్థాయిలో సంభందిత సిబ్బందితో ప్రతి రైతుకు చేరేలాగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాలలో చర్యలు తీసుకోవాలని, జిల్లా ప్రజా పరిషత్ గౌరవ జడ్పిటిసిల సభ్యుల తరపున ప్రతి విద్యార్థి పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశాలలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ రామచంద్రా రెడ్డి గారు, ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు, సంబంధిత స్థాయీ సంఘాలలోని జెడ్.పి.టి.సి.సభ్యులు మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## రంజాన్ కు ఈద్గాలలో పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి



అనంతపురం, మార్చి 22 (అనంత ప్రభ)

రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని ఈద్గాల వద్ద ముందస్తుగా శానిటేషన్, పారిశుద్ధ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం ఆదేశించారు.నగరంలోని ఈద్గా లను శనివారం మేయర్ మహమ్మద్ వసీం పర్యటించి ఈద్గా లలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ రంజాన్ లోపు పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పండుగ రోజు నీటిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముందస్తుగా చేపడుతున్న పనులు వేగవంతంగా పూర్తిచేసి ఈద్గా లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.నగరంలోని డ్రైవర్స్ కాలనీ సమాధుల ప్రహరీ నిర్మాణానికి రూ,60 లక్షలు ,లైట్లు ఏర్పాటు కు రూ.15 లక్షలు,హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలో ఉన్న ఈద్గా లో ప్రత్యేకంగా రూ.48 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లైటింగ్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్టు వెల్లడించారు.ఈద్గాలలో పెయింటింగ్ తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ముతవల్లి షకీల్ షఫీ బోరు వేయించాలని కోరారని,త్వరితగతిన బోరు వేయించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు.గత నెల రోజులుగా ముతవల్లి షకీల్ షఫీ నేతృత్వంలో ఈద్గా లలో అభివృద్ధి చేస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, అబూ సాలెహ,లాలు, కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్,ఎంహెచ్ఒ విష్ణుమూర్తి,వైసీపీ నాయకులు కాగజ్ ఘర్ రిజ్వాన్, దాదా ఖలేందర్, దాదు,కుల్లాయి స్వామి, రియాజ్, కాకర్ల శీన, ఇమ్రాన్ తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం....

### టిడిపి నాయకుడు దేవినేని ధర్మతేజ..



కళ్యాణదుర్గం, మార్చి 22 (అనంత ప్రభ)

గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గాడి తప్పిన వ్యవస్థలను చెక్క దిద్దుతూ పేద ప్రజలకు చేరువయ్యేలా సంక్షేమ పథకాల అందిస్తుందని టిడిపి నాయకులు దేవినేని ధర్మ తేజ అన్నారు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదిక వద్ద నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు తెలుగు యువత కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ధర్మ తేజ తో పాటు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రజాభివృద్ధి కోసం పాటుపడుతూ రాష్ట్ర పురాభివృద్ధి దిశగా తీసుకెళుతుంటే దానిని వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా చేసుకుని అసత్య ప్రచారాలతో ప్రజలకు తప్పుడు సంకేతాలిస్తుండడాన్ని గమనించి టిడిపి పార్టీ శ్రేణులు సోషల్ మీడియా తెలుగు యువత కార్యకర్తలు ఆ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు పలువురు నాయకులు సూచించారు అదేవిధంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలుగు యువతకు దశ దిశ నిర్దేశం చేశారు ప్రతి గ్రామం నుండి ప్రతి బూత్ నుంచి ఆసక్తి పార్టీ పట్ల విధేయత ఉన్న ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సోషల్ మీడియా ను వేదికగా చేసుకుని వైసిపి పార్టీ వారి వారి దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధికి దోహదపడేలా పార్టీ శ్రేణులు తెలుగు యువత చైతన్యవంతం కావాలని ఈ సందర్భంగా నాయకులు యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు శివన్న తిప్పేస్వామి ధనుంజయ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొండాపురం అనిల్ చౌదరి నాయకులు శ్రీనివాస్ రెడ్డి నారాయణ మాజీ జడ్పిటిసిలు కొల్లాపురప్ప గురు ప్రసాద్. వన్నురప్ప తిమ్మప్ప చిత్తప్ప రామాంజనేయులు నియోజకవర్గంలోని అన్ని తెలుగు యువత అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి



అనంతపురం, మార్చి 22 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా మలేరియా కార్యాలయం నందు జిల్లా మలేరియా అధికారి డి ఓబులు గారి అధ్యక్షతన అనంతపురం జిల్లాలోని మలేరియా సభ్య యూనిట్ అధికారుల సమావేశం శనివారం నాడు జరిగింది ఈ సమావేశంలో జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ప్రసంగిస్తూ గతంలో నమోదైన అనంతపురం జిల్లాలో 52 ఫైలేరియా కేసులకు మార్బిడిటీ మేనేజ్మెంట్ కింద రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లను మలేరియా సబ్ యూనిట్ అధికారులకు అందజేయడం జరిగింది ఈ సమావేశంలో అసిస్టెంట్ మలేరియా అధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటింటికి వైద్య ఆరోగ్య సిబ్బంది క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజలకు కాలానుగుణ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జీవిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమ కీటక జనిత నియంత్రణ వ్యాధుల నియంత్రణ కరపత్రాలను గ్రామాలలో సిబ్బంది ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు అందుకు సంబంధించిన మెటీరియల్ను మరియు జాగ్రత్త వైద్యం దోమల నుండి కాపాడుకుందాం మలేరియా డెంగ్యూ మెదడువాపు వ్యాధుల నివారణ చర్యలు గురించిన కరపత్రాలను సిబ్బందికి పంపిణీ చేశారు .

ఈ సమావేశంలో ఎంపీ హెచ్ ఈ ఓ లు కె గిరిధర్ రెడ్డి ,బత్తుల కోదండరాంరెడ్డి ,మద్దయ్య ,మునాఫ్ ,రామకృష్ణ ,నాగేంద్రప్రసాద్ ,రమేష్ ,హెల్త్ సూపర్వైజర్లు శ్రీధర్ ,ఈ రమేష్ బాబు .తదితరులు సమావేశంలో పాల్గొన్నారు .